
కథ

# వ్యక్తిత్వంలోని గొప్పతనం




కోలపల్లి ఈశ్వర్

ఆ దివారం ఉదయం ఆరున్నరవుతుండగా అమ్మ నన్ను నిద్రలేపి చెప్పింది... "నీకోసం ఎవరో వచ్చారు చూడు..."

కళ్లు నులుముకుంటూ ముందు గదిలోకి వస్తే... ఎవరో అపరిచితుడు! సుమారు యాభై ఏళ్లుంటాయేమో... బూడిద రంగు ప్యాంటూ చొక్కా వేసుకున్నాడు. మనిషి పీలగానే వున్నా ... ఋషిలా గెడ్డం మీసాలూ దుబ్బుగా పెంచాడు. అంత పొడుగూ కాదు, అంత పొట్టీ కాదు. తల నెరిసింది. కాళ్లకి గోధుమరంగు స్లిప్పర్స్ ధరించి వున్నాడు. భుజానికి ఏదో సంచి వ్రేలాడుతోంది.

"చంద్రహాస... మీరేగా?" అడిగాడు నన్ను చూస్తూనే లేచి నిలబడి.

"అవును... అది నా కలం పేరు. మీరెవరు?" అన్నాను. అతన్ని కూర్చోమని సైగచేస్తూ. నేనూ పక్కనే వున్న చెక్క కుర్చీలో

కూర్చున్నాను... అతనివైపు చూస్తూ.

"నా పేరు రాధేశ్యామ్. నిజామాబాద్ నుండి మిమ్మల్ని కలవడానికి వచ్చాను."

ఆశ్చర్యపోయాను. అంతదూరంలో నాకు తెలిసినవారెవరూ లేరు. ఆసక్తిగా చూశాను చెప్పమన్నట్టుగా.

"నేను మీ రచనలు చదివాను. నేనూ ఒకప్పుడు కథలు రాస్తుండేవాడిని. కానీ జీవితంలో అనుకోని ఎదురుదెబ్బలు... దాంతో ఆ ఆసక్తి పోయింది. ప్రస్తుతం నా పరిస్థితి బాగాలేదు. నా భార్య డెలివరీకి ముందు చనిపోయింది. కడుపులోని బిడ్డకూడా బతకలేదు. దానితో మనశ్శాంతి అనేదే లేకుండా ఎక్కడెక్కడో తిరిగాను. సుమారు పన్నెండేళ్లు... ఒకచోట ఎప్పుడూ వుండలేదు. నిజామాబాద్‌లో ఒక మిత్రుడు కొన్నాళ్లు ఆశ్రయం ఇచ్చాడు. అక్కడనుండి చాలాదూరం వెళ్లిపోవాలనే తలంపుతో ఇటువచ్చాను."

"నా అడ్రస్ మీకెలా తెలుసు?" అడిగాను.

"నా దగ్గర వున్న డైరీలో వుంది. ఎప్పుడో ఒక పత్రికలో చూసి రాసుకున్న అడ్రస్. ఇలా రచయితలు, కళాకారులు, ఇతర ప్రముఖుల చిరునామాలు నోట్ చేసుకోవడం నాకు అలవాటు" అన్నాడు చిన్నగా నవ్వుతూ.

"సరే... మీరు ఇక్కడికి ఏ పనిమీద వచ్చారు?"

"రచయితలు... విషయాన్ని తొందరగానే అర్థం చేసుకుంటారు కదా! అయినా చెప్తాను. రచయితలకి సహృదయం వుంటుందని నా నమ్మకం. వారు మనుషుల బ్రతుకుల్లోని వెలుగు నీడల్ని త్వరగా అవగతం చేసుకొనగలుగుతారు. నేను ఈ ఏరియాకి ఎప్పుడూ రాలేదు. దయచేసి మీరు కొన్నాళ్లు నాకు ఇక్కడ ఎక్కడైనా... ఆశ్రయం ఇప్పించగలిగితే మీకెంతో ఋణపడివుంటాను" అన్నాడతను ప్రాధేయపడుతున్నట్టుగా.

"నేనా? నేను మీకు... ఆశ్రయం... అంటే నాకెలా వీలవుతుంది?" ఆలోచనలో పడుతూ అన్నాను.

"ప్లీజ్ సార్... కాదనకండి. నా దగ్గర డబ్బుకూడా లేదు".

"కానీ ఎలా? అయినా మీరిక్కడ ఏం పని చేయగలుగుతారు?" అడిగాడతన్ని చూస్తూ.

"నేను డిగ్రీ చదివాను. ఎకౌంట్సు రాయగలను" అన్నాడు.

ఇలా సడెన్‌గా వచ్చి పనీ, ఆశ్రయం ఇవ్వమని కోరే అపరిచితుని పట్ల ఎలా స్పందించాలో నాకు అనుభవంలో లేని విషయం. ఇతనెవరో, ఇతని ఫ్లాష్‌బ్యాక్ ఏమిటో, ఇతని కేరెక్టర్ ఏమిటో... ఏమీ తెలియదు. మంచివాడో, నేరస్థుడో అస్సలు తెలీదు. రచయిత అంటున్నాడు... అది కూడా నిజమో అబద్ధమో తెలీదు. అడ్రసు వెదుక్కుంటూ అంతదూరం నుండి వచ్చాడు. మొహం మీదే పొమ్మని చెప్పేయడం మానవత్వం కాదు. ఇప్పుడేం చేయాలి?...

"సార్... మీరాలోచిస్తున్నదంతా నాకు తెలుసు. మీ అనుమానాలు నేను నివృత్తి చేస్తానుండండి" అంటూ తన హ్యాండ్ బ్యాగ్‌లోంచి ఒక పాత ఫైలుని బయటకు తీశాడతను.



అందులోంచి పాత పత్రికల్లోని కట్టింగ్సు కొన్ని బయటకు తీశాడు. సుమారు ఇరవై ఏళ్ల క్రిందవి అవన్నీ... వాటినొక్కటొక్కటిగా నాకు చూపించసాగాడు.

నిజమే... అవన్నీ 'రాధేశ్యామ్. జె' అనే పేరుతో రాయబడ్డ కథలే. సుమారు పదివరకూ వున్నాయి. చదవడానికి ఓపిక లేక వాటిని తిరిగి అతనికిచ్చివేశాను. కానీ...

"కానీ... నేనే ఆ రాధేశ్యామ్‌నని ఎలా మీరు నమ్మగలరు? ఇదే కదా మీ అనుమానం? అయితే మీరొక పని చేయండి. నాకు కొన్ని తెల్లకాగితాలూ కలం ఇచ్చి, ఏదో ఒక టైటిల్ చెప్పి వెళ్లండి. మీరు మీ పనులన్నీ ముగించుకొని వచ్చేలోగా కథ ఒకటి రాసి వుంచుతాను. అప్పుడు నేను చెప్పింది నిజమో కాదో మీకు తెలిసిపోతుంది" అన్నాడు.

ఇదేదో బాగానే వుందే... అనుకున్నాను. పక్కనే టేబుల్ మీద కాగితాలు పెట్టిన ప్యాడ్, పెన్నూ వున్నాయి. వాటిని అతనికందించి... నా కుర్చీని తీసుకుని "రండి... ఆ వేప చెట్టు క్రింద కూర్చుని రాద్దురుగానీ..." అంటూ బయటకొచ్చి, చెట్టుక్రింద కుర్చీ వేశాను. అతను "థ్యాంక్స్" అని ఆ కుర్చీలో కూర్చుంటూ ... "ఏదో ఒక టైటిల్ చెప్పండి" అన్నాడు.

క్షణం ఆలోచించి "ఆశ్రమం" అని చెప్పి లోనికెళ్లిపోయాను. కొద్దిసేపటి తర్వాత అతనికి పనిమనిషితో కాఫీ పంపించాను.

అరగంట తరువాత చూస్తే, అతను సీరియస్‌గా రాసుకుంటూ కనిపించాడు. నేను నింపాదిగా నా పనులు చేసుకుంటూనే వున్నాను. తొమ్మిది గంటలకి టిఫిన్ పూర్తిచేసి అతని

## ఇక సీరియస్ పాత్రలే!

అభిషేక్ బచ్చన్‌తో పెళ్లనుకుని, ఆ సందర్భంలో సినిమాలు ఒప్పుకోలేదు కరిష్మాకపూర్. కానీ ఇప్పుడు థ్రిల్లర్ చిత్రం 'బాజీ'లో చేస్తున్నది. థ్రిల్లర్స్‌లో చేయలేదని అంగీకరించిందట. కేవలం పది నెలల్లోనే పూర్తయిన ఇలాంటి చిత్రాల్లోనే భవిష్యత్తులో చేస్తానంటూంది కరిష్మ. "గ్లామర్ గర్ల్ పాత్రలు బోలెడన్ని చేసేశా. ఇక సీరియస్ పాత్రలే చేయదలచాను. నా నటనకు గీటురాళ్లుగా వుండే పాత్రలు లభించకపోతే ఇంట్లో కూర్చుంటాను కానీ, ఇహ నుంచి పిచ్చివేషాలెయ్యను!" అంటూంది కరిష్మ. మరింత కాలం ఎందుకు చేసినట్టో?

ఎన్.

వద్దకు వచ్చాను.

అతడు అందించిన ప్యాడ్ తీసుకుని చూశాను.

అతని దస్తూరీ అద్భుతంగా వుంది. అక్షరాలు ప్రింటింగ్ కన్నా బాగున్నాయి. ఇతను చెప్పేదంతా నిజమేనని నమ్మవచ్చనుకున్నాను. కథ చదివే అవసరం లేదనిపించింది. ఆ ప్యాడ్, పెన్నూ తీసుకుని టేబుల్ సొరుగులో పెట్టి చెప్పులేసుకొని బయటకు వచ్చాను.

స్కూటర్ స్టార్ట్ చేసి "కూర్చోండి" అన్నాను. అతను వెనక కూర్చున్నాక, పదినిముషాలలో షాపు ముందు దిగాం.

***

వారం రోజులు గడిచాయి.

రాధేశ్యామ్ కథ పూర్తిగా నిజమేనని అర్థమైంది. మెయిన్ రోడ్డులోని మా బుక్స్ అండ్ జనరల్ స్టోర్స్ పై భాగంలోనే మా కజిన్ వాళ్ల గార్మెంట్స్ షాపు వుంది. ఆ షాపు వెనక వున్న షెడ్డులో అతనుంటున్నాడు.

తెలిసిన ఒక ఛార్టర్డ్ ఎకౌంటెంట్‌కి చెప్పి అతనికి నాలుగు షాపుల్లో ఎకౌంట్లు రాసే ఏర్పాటు చేయించాను. క్రమంగా మరో నాలుగు షాపుల వాళ్లూ అతనికి పని ఇచ్చారు. అప్పుడప్పుడూ ఎకౌంట్సు రాయడానికి వెళుతుంటాడు. మిగిలిన టైములో మా జనరల్ స్టోర్సులోనే కూర్చుంటాడు. నేను కూడా అతనికి కొంత డబ్బు సాయం చేస్తున్నాను.

రాధేశ్యామ్ తన వ్యక్తిగత విషయాలేనాడూ, ఎవరితోనూ చెప్పేవాడు కాదు. ముభావంగా వుండేవాడు. కానీ నాతో మాత్రం బాగానే మాట్లాడేవాడు.

అసలితని ప్రయాణం ఎటువైపు? అని ఆలోచించే వాణ్ణి. తెగిన గాలిపటంలా గాలి వీచిన దిక్కుకు కొట్టుకుపోవడమేనా ఇతని జీవితం! అతనికి యాభై ఏళ్లుంటాయనుకున్నానా! అతని వయసు నలభై అని చెప్పాడు. బాధల సుడిగుండాల్లో పడ్డంతో వృద్ధాప్యం ఛాయలు తొందరగా అతని దేహాన్ని కమ్ముకున్నాయి.

ఒక మంచిపని చేశానని తృప్తి పడ్డాను. కానీ ఆ తృప్తి ఎక్కువకాలం నిలవలేదు. కోరి కోరి ఒక ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నానన్న నిజాన్ని గ్రహించడానికి ఎక్కువ రోజులు పట్టలేదు.

రాధేశ్యామ్ నాతో కథల గురించీ, సాహిత్యం గురించీ మాట్లాడ్డం మొదలుపెట్టాడు.

ఇప్పుడు వస్తున్న సాహిత్యంలో అంత పనిలేదనీ, మంచి కథలు కొన్ని మాత్రమే అప్పుడప్పుడూ కనిపిస్తున్నాయనీ అన్నాడు.

"ప్రేమ, పెళ్లి, సరసం, శృంగారం... ఇవి తప్ప వేరే కథా వస్తువులే లేవా? ఆవిడ కొంగు పట్టి, గబుక్కున తనని పైకి లాక్కున్నాడనీ, ఆమె అతని ఒడిలో వాలిపోయిందనీ... ఇట్లా ఏవేవో అర్థం పర్థం లేని వర్ణనలు రాస్తూ పోతుంటారు... వందలాది కథలన్నీ ఇలాగే వుంటాయి. నాలుగు లైన్లు చదవగానే కథలో కథేమీ లేదని తెలిసిపోతుంది.

అరె! ఒక ఫ్యాక్టరీ కార్మికుడి జీవితంలో అడుగడుగునా ఎదురయ్యే కష్టాలేమిటి? బీడీలు చుట్టి బ్రతుకులు వెళ్లదీసే వేలాది ఆడవాళ్ల కుటుంబాల్లోని చీకటి కోణాలేమిటి? అడుగడుగునా తన అవినీతి పనులతో జనాన్ని దోచుకు తినే రాజకీయ నాయకుల పన్నాగాలెంత వికృతంగా వుంటాయి? బస్టాండులో బ్రతుకులు వెళ్లదీసే దిక్కూ మొక్కూ లేని అభాగ్యుల కన్నీటి జీవితాలెలా వుంటాయి? ఇలాంటివి రాసేవారు ఎంతమంది?!

నాలుగ్గోడల నడుమ మంచం వేసుకుని నడుం వాల్చి... వేడి వేడి పకోడీలు నములుతూ ఈ రచయితలు రాసేదంతా సాహిత్యమేనా? ఇద్దరు కలుసుకోగానే ఎవరెవరివి ఎన్నెన్ని కథలు పడుతున్నాయి? డబ్బులిస్తున్నారా లేదా? ఇలాంటి చెత్త విషయాలేగానీ... సామాన్యుడికి దగ్గరగా సాహిత్యాన్ని ఎలా తీసుకెళ్లాలి? సాహిత్యంలో ఎలాంటి మార్పులు రావాలి? కథల్లో జీవితాన్ని ప్రతిబింబింపచేసి, చదువరిలో ఆలోచన కలిగించాలంటే ఎలాంటి పద్ధతులను అభివృద్ధి చేయాలి? ప్రపంచంలో వస్తున్న గొప్ప సాహిత్యం ఎలా వుంది? ఆ రచనల్లో ఏమి చెబుతున్నారు? ఇట్లాంటి విషయాలేవీ వారికి పట్టవే?"

.... ఇలా సాగుతోంది రాధేశ్యామ్ విమర్శ. ఈ మాటలంటున్నప్పుడు అతని కళ్లల్లో కనిపించే ధిక్కారం, తీక్షణత... చూస్తే కొద్దిగా భయం కూడా కలిగేది.

ఎవరైనా మిత్రులు నాతో మాట్లాడ్డానికి వస్తే వాళ్లతో ఫ్రీగా మాట్లాడలేకపోయే పరిస్థితి ఏర్పడుతోంది. కె.ఎల్. తేజస్వి అనే మిత్రుడి కథలు ఈ మధ్య ఒక ప్రముఖ పత్రికలో అచ్చయ్యాయి. అతడు నన్ను కలవడానికి వచ్చాడో రోజు.

అతనే కె.ఎల్. తేజస్వి అని గ్రహించాక, డైరెక్ట్‌గా అతనిపై విమర్శనాస్త్రాలు సంధించడం మొదలుపెట్టాడు రాధేశ్యాం.

"అంత చెత్తగా రచనలు చేయడమెందుకండీ! మీర్రాసిందేదో అచ్చులో పడుతుంది. మీ పేరు మీకెంతో అద్భుతంగా కనిపిస్తుంది. వెంటనే మీకు ఫోన్లమీద ఫోన్లొచ్చాయి.


ఎవరెవరో మీసాహితీ మిత్రులు, భజన పరులు... ఫోన్ చేసి "ఆహా ఓహో" అని మిమ్మల్ని ఊదరగొడతారు. అంతే!

మీకు మీరే ఒక టాల్‌స్టాయ్‌గానో, చలం గానో మరొకరిగానో భావించుకుంటారు. ఇంతా చేస్తే ఆ కథని ఆ ఎడిటర్ తప్ప మరెవడూ చదివి వుండడు. అతి కష్టంమీద మీ ఫ్రెండు చదివినా, నెక్ట్ టైమ్ తన రచన మీరు చదవరేమో అన్న భయంతో చదువుతాడే తప్ప నిజంగా మీరేదో గొప్పగా పొడిచేశారని కాదు.

## డబ్బు కోసమే!

'మైనే ప్యార్ కియా' చిత్రంతో దేశాన్ని ఓ ఊపు ఊపిన నటి భాగ్యశ్రీ. అటు పైన ఒకటీ, అరా చిత్రాల్లో చేసి రంగానికి దూరమైంది. ఈ మధ్యే టీవీలో ఆంకర్‌గా కనిపిస్తున్నది. మునుపు సీరియల్స్‌లో మంచి పాత్రలు చేసి, టీవీ సీరియల్స్ నిర్మాత కూడా అయింది. భర్త హిమాలయ్ కూడా భాగ్యశ్రీకి చేదోడువాదోడుగా వుంటున్నాడు. ఇంతకూ డబ్బు, పేరు, కోరిక, పని- వీటిలో ఏది కావాలనుకుని, నిర్మాతా, నటీ అయిందో? అంటే, భాగ్యశ్రీ, "ముందు పనితో బిజీగా వుండటమూ, ఆ తరువాత డబ్బూను. ఈ రెండూ కనుక లభిస్తే వాటితో ఆటోమాటిక్‌గా తక్కిన వన్నీ వచ్చేస్తాయి కదా!" అంటూంది. ఇప్పటికైనా తెలుసుకుంది!

ఎన్.





ఇలా ఓ ఇరవై ముప్ఫయ్ కథలు ప్రింట్‌లోకి రాగానే మీకు మీరే 'ప్రముఖ రచయిత' అన్న బిరుదు తగిలించేసుకుంటారు. ఎందుకయ్యా ఈ ఫాల్స్ ప్రిస్టేజీ..."

ఇలా దంచిపారేసరికి తేజస్వీ మొహంలో రక్తపు చుక్కే లేకుండా పోయింది. వెంటనే లేచి మళ్లీ కలుస్తానని చెప్పి వెళ్లిపోయాడతను.

రాధేశ్యామ్ మాటల్లో నిజం వుంది కాబట్టి అతన్ని నేనేమీ అనలేకపోయాను. అతను కూడా ఒక రచయితే కావడం వల్ల... ఏమని అన్నా నాతో వాదనకి దిగగలడని శంకించి నోరు మూసుకోవలసి వచ్చింది.

అయితే ఈ ధోరణి ఇక్కడితోనే ఆగిపోలేదు.

ఈ మధ్య నావి కూడా నాలుగు కథలు అచ్చయ్యాయి. వాటిని చదవగానే పెదవి విరిచాడు రాధేశ్యామ్.

నెమ్మదిగా తన మనసులోని మాటని బయటపెట్టాడు.

నేను గొప్ప వాళ్ల సాహిత్యం చదవవలసిన అవసరం ఎంతో వుందనీ, జీవితాన్ని లోతుగా పరిశీలించడం అలవర్చుకోవాలనీ అన్నాడు.

అంటే నా కథలు కూడా చెత్తేనని చెప్పకనే చెప్పాడని అర్థం చేసుకున్నాను. దాంతో నాకు వొళ్లు మండిపోయింది.

ఎక్కడినుంచో బ్రతుకవచ్చినవాడు... పూటకి గతిలేదనీ, వేడుకున్న వాడు... ఈరోజు నాకు రాయడమే చేతకాదని అంటాడా!

నా ఆత్మాభిమానం దెబ్బ తిన్నది. వీడినెలాగైనా ఇక్కడినుంచి తరిమేయక తప్పదని మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాను. మరొకరోజు అదను చూసి అతనితో యుద్ధానికి దిగాను.

"ఏమిటయ్యా రాధేశ్యామ్... నీకే అంతా తెలుసునన్నట్టుగానూ, అవతలి వాడు చేతగాని చచ్చు వెధవన్నట్టుగానూ మాట్లాడతావు... అంత చేవ, పౌరుషం వున్నవాడివి... నువ్వెందుకు ఒకరి నీడన బ్రతుకుతున్నావు?" అన్నాను... అతని ఆత్మాభిమానాన్ని కసక్కున పొడుస్తూ.

అతనేమీ బాధపడ్డట్టు లేదు. పైగా సీరియస్‌గా చూశాడు.

"నేనేమీ అబద్ధాలు చెప్పడం లేదు. ఫలానా దారిలో నిన్ను వెళ్లమనీ, నేను ఏమాత్రం వంకర దారిలో వెళ్లడం లేదు. ఒకటి చెప్పి, మరొకటి చేయడం లేదు. నేనెవరికీ సందేశాలని బోధించడం లేదు. ఇది నా జీవితం. నాకు తోచిన విధంగా న్యాయబద్ధంగానే బ్రతుకుతున్నాను. ఇందులో సిగ్గుపడవలసినదేమున్నది?" అన్నాడు రాధేశ్యామ్ సూటిగా నా వైపు చూస్తూ.

ఆ మాటలకి నా వద్ద సమాధానం ఏదీ లేకపోయింది. కానీ నా ఇగోని తృప్తి పరచుకోవాలనే నా ఆరాటం... నన్ను మౌనంగా వుండనివ్వలేదు.

"అది సరే... నీ దృష్టిలో మా కస్సులు రాయడం రాదు. మరి నువ్వు మా కన్నా గొప్పగా రాయగలవా అలా రాయగలిగే వాడివైతే... ఎందుకు రాయడం లేదు?" అని అడిగాను.

అతను నవ్వాడు.

"నేను ఒకప్పుడు రాశాను. అప్పుడు నా కథలే నాకు అజ్ఞానంలో కూడుకున్నవిగా కనిపించాయి. అందుకే ఆ తరువాత రాయడం మానేశాను. ఇప్పుడు నేనే రాయదలుచుకుంటే... తప్పకుండా గొప్ప రచనలే చేస్తాను. కానీ నాకా ఆసక్తి లేదు. అందుకే ఇలా నిరాడంబరంగా, సింపుల్‌గా బ్రతికేస్తున్నాను. నాకు అచ్చులో పేరు చూసుకొని మురిసిపోయి గొప్పలు చెప్పుకోవాలనే కోరికలేదు. నేను నేర్చుకోవలసింది ప్రపంచంలో చాలా వుంది. అందుకే నేనేమీ రాయడం లేదు" అన్నాడు రాధేశ్యామ్.

అంటే వీడు దేనికీ లొంగడన్న మాట. అయినా ఇలాంటి వాడిని పక్కన పెట్టుకుని మనశ్శాంతిని కోల్పోవడం అనవసరం అనిపించింది.

***

ఆరోజు ఆదివారం.

మధ్యాహ్నం రాధేశ్యాం షెడ్డుకు వెళ్లాను. లోపల పడుకొని అతనేదో ఇంగ్లీషు పుస్తకం చదువుతూ వున్నాడు. గదిలో మరికొన్ని హిందీ, ఇంగ్లీషు పుస్తకాలు కనిపించాయి. అవన్నీ ఏ ఫుట్‌పాత్‌మీదో, ఏ పాత సామానుల వాడి వద్దో కొన్నవేనని గ్రహించాను.

నన్ను చూస్తూనే లేచి కూర్చున్నాడతను.

"రాధేశ్యామ్... నీతో ఒక సంగతి మాట్లాడదామని వచ్చాను" అంటూ పక్కనే వున్న పాత కుర్చీ మీద కూర్చున్నాను.

చెప్పమన్నట్టు చూశాడతను పుస్తకం పక్కన బెట్టి.

"మరేం లేదు. విషయాన్ని సూటిగా చెబుతాను. అన్నీ తెలిసిన వాడివి. నాకన్నా పెద్దవాడివి. నా మాటలెలా వున్నాయని పట్టించుకోకుండా, నా సమస్య ఏమిటో గ్రహించేందుకు ప్రయత్నించు" అన్నాను.

అతను నే చెప్పబోతున్నది వూహించినట్టే కనిపిస్తున్నాడు. కానీ మౌనంగా వున్నాడు.

"నీవు తరచుగా... షాపు మూసేసాక... వీధి చివర వైన్ షాపు దగ్గర కనిపిస్తున్నావని కొందరు తెలిసిన వాళ్లు చెప్పారు. తాగే అలవాటున్న

## మీనాకుమారి పాత్రలో మనీష

ప్రీతీశ్ నంది కమ్యూనికేషన్స్ బానర్ మీద నిర్మిస్తున్న చిత్రం 'సాహెబ్ బీవీ ఔర్ గులామ్' చిత్రానికి రీమేక్ అని ముందే ప్రకటించారు. ఇందులో గురుదత్ పాత్రను సల్మాన్ ఖాన్, వహీదారెహమాన్ పాత్రను కరీనాకపూర్ చేస్తున్నారు. కానీ మీనాకుమారి పాత్ర చేసేందుకు చాలా మందిని పరిశీలించారు. ముందు సుస్మితాసేన్ అనుకున్నారు. ఇప్పుడు మనీషాకోయిరాలాను ఎంపిక చేశారు. ఇప్పుడెలాగూ రకరకాలుగా కష్టనష్టాల్లో వున్న మనీష అయితే ఆ పాత్రకు తగిన న్యాయం చేకూర్చగలదనుకున్నారా?


ఎన్.

వాళ్లంటే నాకు మంచి అభిప్రాయం లేదు. మా ఇంట్లో వాళ్లకి కూడా ఈ విషయం తెలియకముందే... నువ్వు దయచేసి మరో చోటికి వెళ్లిపోవడం మంచిది. వెంటనే అనికాదు. కానీ ఒక వారం పది రోజుల్లో ఈ పని జరగాలని చెప్పడానికే వచ్చాను" అని చెప్పి జేబులో వున్న ఐదు వంద రూపాయల నోట్లని అతని చేతిలో పెట్టి, వెనుదిరిగి చూడకుండా వచ్చేశాను.

***

మరునాడు షాపుకొచ్చాక తెలిసింది... రాధేశ్యాం రాత్రే షెడ్డు ఖాళీ చేసి వెళ్లిపోయాడని.

ఒక వైపు సంతోషంగానే అనిపించినా... మరో పక్క ఏదో తప్పు చేశాననే దిగులు మనసులో కలిగింది. ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపాను. నాకు నేనే గిల్టీగా అయిపోయాను.



కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని గురించి మరిచేపోయాను.

ఒకరోజు ఏదో ముఖ్యమైన కాగితం కోసం టేబుల్ సొరుగు లాగి లోపల చేతిని దూర్చి వెదకసాగాను.

అప్పుడు పడింది నా దృష్టి ఆ కాగితాల కట్టపైన.

అది ఆ రోజు రాధేశ్యాం రాసిన 'ఆశ్రయం' కథ. ఇన్నాళ్లూ దానిని పట్టించుకోనే లేదు.


వెంటనే ఆ కాగితాలనందుకుని కథ చదవడం మొదలుపెట్టాను.

ఒక్క పేజీ చదవగానే అదొక అసాధారణమైన రచన అని అర్థమైపోయింది. నాలుగు పేజీలు చదవగానే మనసంతా బరువెక్కింది. మొత్తం పది పేజీలు పూర్తయ్యేసరికి నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

హృదయాన్ని ఎవరో కత్తితో కోసినట్టుగా ... చెప్పలేని విషాద భావనలు...

ఎందుకో ఒక్కసారిగా ఏడవాలనే కోరిక కలిగింది.

నిజంగా అటువంటి రచనని నేను గతంలో చదివి వుండలేదు. రచనలో జీవితం ప్రతిఫలిస్తోంది. ఎందరికో ఆశ్రయం కల్పించి ఆదుకున్న ఒక తల్లి... తన చివరి దశలో తలదాచుకొనడానికే ఆశ్రయం లేకుండా అయిపోతే... వీధుల్లో చెత్త ఏరుకుని అమ్ముతూ బ్రతికే ఒక ఆరేళ్ల పిల్లవాడు ఆమెని చేరదీసి సపర్యలు చేస్తాడు.



అప్పుడా మాతృమూర్తి ఆ పిల్లవాడి చేతుల్లోనే తృప్తిగా కన్నుమూస్తుంది. ఆ పిల్లవాడే ఆమె శవానికి దహన సంస్కారాలు చేస్తాడు. అదీ కథ.

కానీ ఆ కథ చెబుతున్న తీరు... ఎంతో అద్భుతంగా వుంది. చదివే వారిని కంట తడి పెట్టిస్తుంది.

అప్పుడనిపించింది... రాధేశ్యామ్ నిజంగా మామూలు వ్యక్తి కాదనీ, అతనిలో అసాధారణ రచనా సామర్థ్యం దాగి వుందనీ!

అటువంటి మహానుభావుడిని... ఏవగించుకుని వెళ్లగొట్టినందుకు నన్ను నేనే క్షమించుకోలేక పోతున్నానిప్పుడు.

రాధేశ్యామ్ ఇప్పుడెక్కడున్నాడో తెలియదు. అతను తిరిగి ఇటువైపు వస్తాడో, రాడో తెలియదు. అదేరోజు ఆ కథని ఒక ప్రముఖ వార పత్రిక నిర్వహిస్తున్న కథల పోటీకి పంపి, ఒకమంచి పని చేశానని తృప్తి పడ్డాను.

మూడు నెలలు గడిచాక ఆ పత్రికనుండి టెలిగ్రామ్ వచ్చింది. రాధేశ్యామ్ కథకి ఐదువేల రూపాయల మొదటి బహుమతి వచ్చింది. ఆ రోజు నా మనసంతా ఆనందంతో నిండిపోయింది. నిజంగా నా కథకే మొదటి బహుమతి లభించిందన్నంతగా తృప్తి పడ్డాను.

తరువాత వారం రోజులకి కథ అచ్చయ్యింది. "ఎవరీ రాధేశ్యామ్?" అంటూ ఆ పత్రికాఫీసుకి ఫోన్లు చేస్తూ ఎందరో తమ అభినందనలు తెలుపుతున్నారని ఆ పత్రిక ఎడిటర్ ఫోన్ చేసి చెప్పాడు.

ఇది చాలు... నా తప్పుకి ప్రాయశ్చిత్తం జరిగిపోయినట్లనిపించింది.

రాధేశ్యామ్ పేరిట వచ్చిన చెక్కుని ఏం చేయాలో అర్థంకాక సతమతమవుతుండగా... ఒకరోజు అతని నుండే ఒక ఉత్తరం వచ్చింది.

తన కథని పత్రికకి పంపినందుకు కృతజ్ఞతలు చెబుతూ, చెక్కుని తన అడ్రస్‌కి పంపించమని రాశాడు.

వెంటనే ఆ చెక్కుని కోయంబత్తూరులోని ఆ అడ్రసుకు రిజిస్టర్డ్ పోస్టు చేసేసి మరింత తృప్తిగా ఫీలయ్యాను.

అయితే అనుకోకుండా పదిహేను రోజుల తర్వాత నా పేరున ఒక చెక్కు పోస్టులో వచ్చింది. దాంతో పాటే రాధేశ్యామ్ ఉత్తరం కూడా.

"మిత్రమా,

ఈ ఐదువేలు న్యాయంగా నీకే చెందాలి. ఆరోజు ముక్కూ మొహం తెలీని నాకు ఆశ్రయం ఇచ్చావు. నీ కారణంగానే నేను ఆ కథ రాయవలసి వచ్చింది. నువ్వే దానిని వెలుగులోకి తెచ్చి, ఈ వయస్సులో నా కొక అరుదైన ఆనందాన్ని కలిగించావు. ఈ స్ఫూర్తితో నేను మరి కొన్ని రచనలు చేయడానికి ప్రయత్నిస్తాను. నీవు నన్ను ఆదరించినందుకు కానుకగా ఈ డబ్బుని నీ పేర చెక్ తీసి పంపుతున్నాను. దీనిని స్వీకరించి నన్నానందింపజేయగలలవు.

ఇట్లు రాధేశ్యామ్."

ఈ ఉత్తరంతో రాధేశ్యామ్ వ్యక్తిత్వంలోని గొప్పతనం కూడా నాకు అర్థమైపోయింది. కానీ ఈ డబ్బుని నేను తీసుకోదలుచుకోలేదు. ముందుగా షాపుముందు ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఒక వృద్ధుడికి అక్కడ పని కల్పించాను. రాధేశ్యామ్ డబ్బుతో పదిమందికి ఆశ్రయం కలిగించగలిగే ఏర్పాటు ఏదైనా ప్రారంభించాలని నిర్ణయించుకున్నాను. ■

## యువకుల కన్నా వృద్ధులే మేలా?

అనిపిస్తొందిట బాలీవుడ్ దర్శకనిర్మాతలకు. యువ హీరోలైన హృతిక్ రోశన్, అభిషేక్ బచ్చన్ వంటి వారికి బదులుగా, వయసు మీరిన అనిల్ కపూర్, అమితాభ్ బచ్చన్‌లను తీసుకునేందుకే వారు మొగ్గు చూపుతున్నా రట. అందుకనే అమితాభ్ అరడజనుకు పైగా సినిమాల్లో బిజీగా వున్నాడు. అలాగే అనిల్ కపూర్, సోదరుడు బోనీకపూర్ చిత్రంతో కుస్తీ పడుతున్నాడు. చాలామంది దర్శకనిర్మాతలు అనిల్‌ను తమ చిత్రాల్లోకి తీసుకుంటున్నారు. మరి కొన్నేళ్ల పాటు ఇదిలాగే నడిస్తే నేటి యువహీరోలు కూడా వారి స్థాయికి చేరుకోక తప్పదేమో?!

ఎన్.